# వాస్తవం
డెయిలీ. కామ్
డిజిటల్ పత్రిక
ఉన్నది ఉన్నట్లుగా
గురువారం 12.06.2026
ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)







## ఇథనాల్ పెట్రోల్‌పై ఎక్సైజ్ పన్ను మినహాయింపు

**న్యూఢిల్లీ, జూన్ 11:** అధిక మొత్తంలో ఇథనాల్ కలిపిన పెట్రోల్ అమ్మకాల్ని ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నది. ఈ22, ఈ25, ఈ27, ఈ30 పెట్రోల్ అమ్మకాలపై ఎక్సైజ్ పన్నును మినహాయిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఈ మిశ్రమాలు (ఈ22, ఈ25, ఈ27, ఈ30) ఉండాలని పేర్కొంటూ.. కేంద్రం తాజాగా నోటిఫికేషన్లను విడుదల చేసింది. వీటి అమ్మకాలపై ఎక్సైజ్ పన్నును మినహాయిస్తున్నట్లు పేర్కొన్నది. భారత్ ఈ20 (20శాతం ఇథనాల్) కార్యక్రమాన్ని నిర్దేశిత సమయం కన్నా ముందే సాధించింది. ముడి చమురు దిగుమతుల భారాన్ని, కార్బన్ ఉద్గారాలను తగ్గించటం, దేశీయంగా జీవ ఇంధనాలకు డిమాండ్‌ను పెంచటాన్ని కేంద్రం లక్ష్యంగా పెట్టుకుంది.




**ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచే స్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం.**

ఢిల్లీ: ఎమ్మెల్సీ కవిత కొత్త రాజకీయ పార్టీ పేరు చుట్టూ ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటు న్నాయి. 'తెలంగాణ రక్షణ సేన' పార్టీకి ఊహించని అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ పేరుపై ఇప్పటికే పలు అభ్యంతరాలు కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి వెళ్లడంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. కవిత పార్టీ ప్రకటనకు ముందే మహారాష్ట్రలోని సోలాపూర్ కేంద్రంగా పనిచేస్తున్న 'తెలంగాణ రాష్ట్రసామాజిక సేన' కూడా 'టీఆర్ఎస్' అనే పేరు తమ పార్టీకి కేటాయించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించినట్లు సమాచారం. సోలాపూర్‌కు చెందిన దయానంద్ మహాదేవ్ మామ్‌డ్యాల్ ఈ మేరకు కవిత పార్టీ ప్రకటనకు ఒక రోజు ముందే ఈసీఐకి దరఖాస్తు చేసినట్లు తెలుస్తోంది. ఇక కవిత పార్టీ పేరుపై భారత్ రాష్ట్ర సమితి కూడా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 14 ఏళ్ల తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో 'టీఆర్ఎస్' అనే పేరు తెలంగాణ ప్రజల భావోద్వేగాలతో ముడిపడి ఉందని, ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బీఆర్ఎస్‌ను 'టీఆర్ఎస్'గానే గుర్తిస్తున్నారని పేర్కొంటూ ఆ పేరును ఇతరులకు కేటాయించవద్దని ఈసీఐకి అధికారిక ఫిర్యాదు చేసింది. అంతేకాకుండా, కవిత పత్రికల్లో ఇచ్చిన ప్రకటనపై కూడా పెద్ద ఎత్తున అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. 'టీఆర్ఎస్' పేరును కేటాయించడంపై దాదాపు 600 నుంచి 700 వరకు ప్రజా అభ్యంతరాలు ఎన్నికల సంఘానికి అందినట్లు తెలుస్తోంది. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం వద్ద ఇప్పటికే 'టీఆర్ఎస్' పేరుతో నమోదైన మరికొన్ని రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. 'తెలంగాణ రాజ్య సమితి' పేరుతో నమోదైన మరో రాజకీయ పార్టీ కూడా 'టీఆర్ఎస్' పేరును ఉపయోగించడాన్ని వ్యతిరేకిస్తూ ఎన్నికల సంఘాన్ని ఆశ్రయించింది. ఈ వివాదంపై వివరణ ఇచ్చేందుకు కవిత ప్రతినిధుల బృందం కూడా ఎన్నికల సంఘాన్ని కలిసేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. భారీ సంఖ్యలో అభ్యంతరాలు వ్యక్తమవు తుండటంతో కవిత కొత్త రాజకీయ పార్టీకి 'టీఆర్ఎస్' పేరు దక్కుతుందా లేదా అన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## గురుకుల డిగ్రీ కాలేజీల్లో 'ఏఐ' కోర్సులు

**9వ తరగతి నుంచే నీట్, జేఈఈ శిక్షణ**

**ఉన్నతవిద్య కోసం వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, ఆర్థిక సాయం**

**టీజీఎస్‌డబ్ల్యూఆర్ఈఐఎస్ బోర్డు సమావేశంలో కీలక నిర్ణయాలు**



**హైదరాబాద్, జూన్ 11 :** విద్యార్థుల భవిష్యత్తు ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని గురుకుల డిగ్రీ కళాశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) కోర్సులను ప్రవేశ పెట్టాలని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ (టీజీఎస్‌డబ్ల్యూ ఆర్ఈఐఎస్) బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ సమావేశం నిర్ణయించింది. సచివాలయంలో గురువారం సాంఘిక సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో.. గురుకులాల బలోపేతానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయడానికి తొమ్మిదో తరగతి నుంచే ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, ఇందుకోసం మరో 9 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీలను ప్రారంభించాలని నిర్ణయించారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకులకు యూజీసీ వేతన స్కేలు అమలుపై సానుకూల నిర్ణయం తీసుకున్నారు. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే ఎస్సీ విద్యార్థులకు ల్యాప్‌ట్యాప్‌లు, ఆర్థిక సహాయం అందించనున్నారు. డిగ్రీ కళాశాలల నిర్వహణకు ప్రత్యేక పరిపాలనా విభాగం ఏర్పాటుతో పాటు న్యాక్ గుర్తింపు సాధించేందుకు ఓ ప్రత్యేక కమిటీ నియమించనున్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న 133 గురుకులాలకు శాశ్వత భవనాలు నిర్మించే విషయమై సీఎం రేవంత్‌రెడ్డితో ప్రత్యేకంగా చర్చించాలని తీర్మానించారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడేందుకు వీలుగా "ఫోన్ మిత్ర" సౌకర్యం కల్పించడంతో పాటు అన్ని గురుకులాల్లో ఉమ్మడి మెనూ విధానం అమలు చేయనున్నారు. హైదరాబాద్‌లో ఫార్మసీ కళాశాల స్థాపనకు బోర్డు ఆమోదం తెలిపింది. సామాజికంగా వెనుకబడిన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి అడ్లూరి స్పష్టం చేశారు.



## సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతిని సాధిస్తాం

9

**భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి..**

**అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం**

**కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : భట్టి**

**ప్రతీ ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం : పొంగులేటి**

## కేరళ వ్యక్తికి నిఫా వైరస్!

### ప్రాథమిక పరీక్షలో గుర్తింపు




**కోజికోడ్:** కేరళలోని కోజికోడ్‌కు చెందిన ఓ వ్యాపారి(43)కి నిఫా వైరస్ సోకి ఉండొచ్చని గురువారం ప్రాథమిక పరీక్షలో వెల్లడైంది. ధ్రువీకరణ కోసం అతడి నమూనాలను నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపారు. అతడికి ప్రస్తుతం కోజికోడ్‌లోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నారు. అతడు ఇటీవల ఎవరెవరిని కలిశాడో గుర్తించి వారికి పరీక్షలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. అతడు ఇటీవల ఒక గోదామును శుభ్రం చేశాడని.. ఆ సమయంలోనే అతడికి వైరస్ సోకి ఉండొచ్చని వైద్యులు భావిస్తున్నారు. బాధితుడు ఇటీవల చాలా మందిని కలిశాడని... ఆ తర్వాత చికిత్స కోసం ఒక ప్రైవేట్ దవాఖానకు వెళ్లాడని.. ఈ నేపథ్యంలో నిఫా వైరస్ కేసులు పెరిగితే వాటిని ఎదుర్కోవడానికి అన్ని వైద్య సదుపాయాలను సిద్ధం చేశామని రాష్ట్ర వైద్య శాఖ మంత్రి మురళీధరన్ తెలిపారు.

## మధ్యప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ

**భోపాల్:** మధ్యప్రదేశ్ నుంచి మూడు రాజ్యసభ స్థానాలను బీజేపీ కైవసం చేసుకుంది. బీజేపీ అభ్యర్థులు రజనీశ్ అగర్వాల్, తరుణ్ చుగ్, మహేశ్ కేవత్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు భారత ఎన్నికల సంఘం ప్రకటించింది. గెలుపొందిన అభ్యర్థులకు మధ్యప్రదేశ్ అసెంబ్లీ ప్రాంగణంలో ఎన్నికల అధికారులు ధృవీకరణ పత్రాలను అందజేశారు. అభ్యర్థులు నామినేషన్ ఉపసంహరించుకోవడానికి నేడే(జూన్ 11) చివరి రోజు. అయితే, ముగ్గురు అభ్యర్థులు మాత్రమే పోటీలో ఉండడంతో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కాంగ్రెస్ అభ్యర్థి మీనాక్షి నటరాజన్ నామినేషన్ తిరస్కరణకు గురైన తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేషన్ దాఖలు చేశారు.



అయితే, నటరాజన్‌పై తెలంగాణలో క్రిమినల్ కేసు నమోదు అయ్యిందని.. ఆ విషయాన్ని నామినేషన్ పత్రాల్లో ఆమె వెల్లడించలేదని బీజేపీ అభ్యర్థి మహేశ్ కేవత్ ఆరోపించారు. ఈ మేరకు రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. సుప్రీం కోర్టు మార్గదర్శకాల ప్రకారం అభ్యర్థులు తమ అఫిడవిట్‌లో అన్ని విషయాలు తెలియజేయాలని.. కానీ, ఉద్దేశ పూర్వకంగానే నటరాజన్ కేసు విషయాన్ని దాచారని ఆయన వివరించారు. దీంతో గత మంగళవారం నాడు నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారి తిరస్కరించారు. ఈ మేరకు ఎన్నికలకు వెళ్లకుండానే బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవమయ్యారు.

## పీవోకే మళ్లీ రక్తసిక్తం..

రావలకోట్, జూన్ 11 : పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని రావలకోట్‌లో నిరసనకారులపై భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో 16 మంది మృతి చెందారు. తమకు మరిన్ని పౌర హక్కులు కల్పించాలని, నిత్యావసరాల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఈద్గా మైదానంలో జరిగిన నిరసన ప్రదర్శనపై భద్రతా దళాలు కాల్పులు జరిపాయి. గోధుమ పిండి, బియ్యం, విద్యుత్తు ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ వేల సంఖ్యలో వచ్చిన ప్రజలు శాంతియుతంగా ఆందోళన చేస్తుండగా ఒక్కసారి కలకలం రేగింది. సుమారు 60 వేల నుంచి 70 వేల మంది వరకు తరలివచ్చిన ఆందోళనకారులపై పాక్ సైన్యం, రేంజర్లు ఒక్కసారిగా కాల్పులకు దిగారని స్థానికులు తెలిపారు. ఈ కాల్పుల్లో 16 మంది మృత్యువాత పడగా, 37 మంది వరకు గాయపడ్డారని పేర్కొన్నారు.

# ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలి

### మంత్రి పొన్నం ప్రభాకర్

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ నుండి కొత్త పల్లి వరకు నిర్మితమవుతున్న ఫోర్ లైన్ రోడ్డు విస్తరణ పనులను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కరీంనగర్ లో ఈ నెలాకరుణ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానున్న నూతన కలెక్టరేట్ భవన నిర్మాణాన్ని పరిశీలించి హుస్నాబాద్ కు వస్తున్న తరుణంలో జరుగుతున్న రోడ్డ పనులను పర్యవేక్షించారు. రోడ్డ పక్కన ఉన్న విద్యుత్ పోల్స్ తొలగించి వాటి స్థానంలో నిర్మిస్తున్న విద్యుత్ టవర్స్ పనులను చూశారు. విద్యుత్ తీగల స్తంభాల తొలగింపు పై సిబ్బందితో మాట్లాడి పనులు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం కొండాపూర్ గ్రామ శివారులో నిర్మితమవుతున్న కల్వర్టులను పరిశీలించారు. పెండింగ్ లో ఉన్న కల్వర్టులను పూర్తి చేయాలని అధికారులతో చెప్పారు. కాగా హుస్నాబాద్ నుండి కొత్తపల్లి వరకు నాలుగు లైన్ల



రోడ్డు నిర్మాణం కోసం ప్రభుత్వ ప్యాకేజీ 1,2 కింద రూ. 163.20 కోట్లు మంజూరు చేసింది. కొత్తపల్లి నుండి సుందరగిరి వరకు గల 10 కిలోమీటర్ల రోడ్డు విస్తరణకు ప్యాకేజీ - 1 కింద రూ. 86 కోట్లు మంజూరు చేసింది. సుందరగిరి నుండి హుస్నాబాద్ కు ప్యాకేజీ-2 కింద రూ. 77.20 కోట్లు మంజూరు చేసింది. ఈ రహదారి పనులు పూర్తయితే ప్రజలకు, ప్రయాణికులకు సమయంతో పాటు సౌకర్యవంతంగా ఉంటుంది.

# గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్




### 51 గ్రాముల గంజాయి, స్కూటీ నగదు స్వాధీనం ఎస్ఐ ఆసిఫ్

వాస్తవం : మద్దూరు

మద్దూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 51 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.గురువారం విశ్వసనీయ సమాచారం మేరకు మద్దూరు ఎస్ఐ ఎండి. ఆసిఫ్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది, నమ్మదగిన సమాచారం క్లూస్ టీమ్‌తో కలిసి వల్లంపట్ల గ్రామ శివారులోని దుర్గామాత ఆలయం సమీపంలో తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా వారి వద్ద గంజాయి లభ్యమైంది.పట్టుబడిన వారిని మద్దూరు మండలం గాగిళ్లపూర్ గ్రామానికి చెందిన మాచర్ల చరణ్ 19, వల్లంపట్ల గ్రామానికి చెందిన ఒక బాలుడుగా గుర్తించారు. విచారణలో నిందితులు హైదరాబాద్‌లోని ధూల్‌పేట్ ప్రాంతం నుండి గంజాయి కొనుగోలు చేసి తాము వినియోగించడంతో పాటు ఇతరులకు విక్రయిస్తున్నట్లు అంగీకరించారు. పోలీసులు వారి వద్ద నుండి 51 గ్రాముల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లు, ఒక హీరో డెస్టినీ స్కూటీ, రూ.4,200 నగదు స్వాధీనం చేసుకున్నారు.నిందితులపై మాదకద్రవ్యాల చట్టాల ప్రకారం కేసు నమోదు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని ఎస్ఐ ఆసిఫ్ తెలిపారు.యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా,విక్రయాలపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని మద్దూరు పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పారదర్శక దర్యాప్తుతో నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలి

### జిల్లా ఎస్పీ మహేష్ బిగితే వేములవాడ సబ్-డివిజన్ పోలీసు అధికారులతో సమీక్ష

వాస్తవం : వేములవాడ

వేములవాడ సబ్-డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ మహేష్ బిగితే గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలు, పోలీసు సిబ్బంది పనితీరు తదితర అంశాలపై సమగ్రంగా సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ.....జిల్లాలో నమోదయ్యే ప్రతి కేసులో పారదర్శకంగా, నిష్పక్షికంగా దర్యాప్తు నిర్వహించి నిందితులకు శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న పాత కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, దర్యాప్తులో జాప్యానికి గల కారణాలను గుర్తించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల్లో అవసరమైతే న్యాయ సలహాలు తీసుకుని దర్యాప్తును వేగవంతం చేయాలని పేర్కొన్నారు.పెండింగ్ నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై



ప్రతిరోజూ పర్యవేక్షణ నిర్వహించి, నిందితుల అరెస్టులో నిర్లక్ష్యానికి తావివ్వవద్దని స్పష్టం చేశారు.పోలీసుల ప్రవర్తనే శాఖ ప్రతిష్ఠను నిర్ణయిస్తుందని, విధుల నిర్వహణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి సీఐ , ఎస్ఐ తమ పరిధిలో స్థానిక ఇంటెలిజెన్స్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ముందస్తు సమాచార సేకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ పోలీసు శాఖపై విశ్వాసాన్ని పెంపొందించేలా పనిచేయాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ లు శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు , సిఐ లు వీరప్రసాద్, శ్రీనివాస్, మధుకర్, ఎస్ఐ లు కిరణ్ కుమార్,రమాకాంత్, రమేష్, రామ్మోహన్, ప్రేమనందం, మోతీరాం, సిబ్బంది పాల్గొన్నారు.

# కాటారంలో మధ్యాహ్న భోజన పథకంపై అవగాహన



వాస్తవం : కాటారం

కాటారం కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కుక్-కమ్-హెల్పర్లకు స్థానిక జెడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజన పథకం (పీఎం పోషణ్) అమలుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యు. సోమలింగం మాట్లాడుతూ- విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యంగా, పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. ఫోర్టిఫైడ్ రైస్, రాగి జావ, అయోడైజ్డ్ ఉప్పు వినియోగం ద్వారా పోషకాహార లోపాలను నివారించవచ్చని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారం అందించడంలో కుక్-కమ్-హెల్పర్లు సేవాభావంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కుక్-కమ్-హెల్పర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రవేశాలు

### రిజిస్ట్రేషన్‌కు గడువు జూన్ 15 సద్వినియోగం చేసుకోవాలని కోరిన కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి

వాస్తవం : హుస్నాబాద్

హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థుల నుండి డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాల కొరకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు హుస్నాబాద్ ప్రభుత్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి ఒక ప్రకటన తెలియజేశారు. డిగ్రీ ఆన్ లైన్ సర్వీస్( దోస్త్ 2026) తెలంగాణ ద్వారా అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతున్నందున ఫేజ్ 3 రిజర్వేషన్లకు జూన్ 15 అని తెలియచెప్పారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో పాస్ అయిన విద్యార్థులకు ఇది ఒక సదావకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డిగ్రీ కళాశాలలో బీకాం( కంప్యూటర్ అప్లికేషన్స్ , బీఎస్సీ( ఫిజికల్ సైన్స్), ( లైఫ్ సైన్స్ ), బీఏ ( సీబీఏఎస్ ) కోర్సులు అందుబాటులో ఉన్నాయని, అనుభవజ్ఞులైన ప్రభుత్వ గుర్తింపు పొందిన అధ్యాపక బృందం, ఆధునిక కంప్యూటర్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతులు, విశాలమైన లైబ్రరీ, క్రీడా మైదానం, ఫీజు రియంబర్స్ మెంట్ , స్కాలర్ షిప్ సౌకర్యం ఉన్నాయని చెప్పారు. ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చివరి తేదీ జూన్ 15, వెబ్ ఆప్షన్ కు చివరి తేదీ జూన్ 16, సీట్ల కేటాయింపుకు జూన్ 20 గా నిర్ధారించడం జరిగిందన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఆధార్ కార్డు లింక్ అయిన మొబైల్ నెంబర్ ద్వారా అధికారిక వెబ్ సైట్ ఎశీర్.ఎన్ర్రన్ర.గ్రశీజ.అఅ సందర్శించి ఆన్ లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు దోస్త్ కోఆర్డినేటర్ డాక్టర్ బాలరాజు ను 94906 64677 లో సంప్రదించాలని పేర్కొన్నారు.



# మారు పేర్లు కలిగిన కార్మికుల సమస్య పరిష్కరించాలి

కారుణ్య నియామకాలని యధావిధిగా కొనసాగించాలి

రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ




వాస్తవం : గోదావరిఖని

గోదావరి లయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) ముఖ్యుల సమావేశం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ కృష్ణ.... మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోల్ బెల్ట్ ప్రాంతమైన శ్రీరాంపూర్ కు విచ్చేస్తున్న సందర్భంగా! ఉపముఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎన్నికల మెనూపేస్టులో పేర్కొన్న హామీలను వాగ్దానాలను నెరవేర్చాలని గోదావరి లోయ బొగ్గుగని కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. సింగరేణిలో కారుణ్య నియామకాల విధానాన్ని సమీక్షించి సరళీకరణ చేస్తామని అన్నారు సింగరేణి సంస్థను బలోపేతం చేస్తామని ప్రైవేటీకరణను జరగనీయమని ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పిస్తామని యువతకు ఉద్యోగ అవకాశాల్లో ప్రాధాన్యం కల్పిస్తామని ప్రైవేట్ రంగంలో 75% స్థానిక యువతకు రిజర్వేషన్ కల్పించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదేనని ఆరోజు అన్నారు కార్మిక సంక్షేమం భద్రత వైద్య సదుపాయాలు మెరుగు పరుస్తామని అన్నారు. కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ప్రకటించారు భూపాల్ పల్లి బహిరంగ సభలో మారుపేర్ల వారసులకు ఉద్యోగాలు కల్పిస్తామని విజిలెన్స్ కేసులన్నిటినీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ నేటికీ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చలేదన్నారు. పైగా ఒక విచిత్రమైనటువంటి సాంప్రదాయాన్ని నేడు సింగరేణిలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందనీ సంస్థలో కార్మికుల పిల్లలు ఉద్యోగ అర్హత పత్రాలు పొందాలంటే ఆయా జనరల్ మేనేజర్ పర్సనల్ డిపార్ట్మెంట్స్ వాళ్ళు ఇచ్చేటువంటి వాళ్ళు కానీ ఇవాళ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి స్వయంగా వచ్చి ఆఫీసు ఆర్డర్స్ ను అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వడం సిగ్గు కరమైనటువంటి విషయం హైదరాబాదులో సభలు పెట్టిన కోల్ బెల్ట్ లో సభలు పెట్టిన ఇది మీ ప్రచారానికి తప్ప కార్మికులకు ఒరిగేదేమీ లేదన్నారు. 400 మంది డిపెండెంట్ కార్మికులకు 2025 అక్టోబర్ లో అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇవ్వాల్సి ఉండే కానీ 9 నెలలు ఆలస్యం చేసి ఈనెల 13వ తేదీన శ్రీరాంపూర్ బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇస్తామని ప్రకటించడం అనేది సరైనటువంటిది కాదనీ ఈ తొమ్మిది నెలలు కూడా వారు సర్వీస్ కోల్పోయారనీ ఆర్థికంగా నష్టపోయారనీ దీనంతటికీ సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. విజిలెన్స్ వద్ద ఉన్న అన్ని రకాల పెండింగ్ కేసులను పరిష్కరించాలనీ నూతన భూగర్భ గనులు, ప్రారంభించి మీరు ఇచ్చిన హామీల ప్రకారంగా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలనీ కార్మికుల సొంత ఇంటి పథకం, పెర్క్స్పై అలవెన్సులు డిస్మిస్ కార్మికులకు ఒక అవకాశం కల్పించాలని ఈ బహిరంగ సభలో పాల్గొననున్న ఉప ఖ్యమంత్రి సింగరేణి కార్మికులకు ఇచ్చినటువంటి హామీలపై స్పష్టమైన ప్రకటన చేయాలని ముఖ్యంగా మారుపేరు కలిగిన కార్మికుల వారసులకు కారుణ్య నియామకాలకు ఒక పరిష్కారం చూపించాలని గోదావరి లోయ బొగ్గు గనికార్మిక సంఘం(ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రభుత్వాన్ని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ సమావేశంలో జి జి ఎల్ బి కే ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ నరేష్ కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ నాయకులు పెరుక మొండయ్య ఐ రాజేశం ఎస్ రాజన్న పోగుల శేఖర్ ఉప్పులేటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి

తెలంగాణ గ్రామ పరిపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ దాసరి వీరన్న



వాస్తవం : అడ్డగూడూరు

గ్రామ పరిపాలన అధికారి, ఇతర రెవెన్యూ అధికారులపై దాడికి ఉసిగొల్పిన, దాడికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ గ్రామ పరిపాలన ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సెక్రటరీ జనరల్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. .. బుధవారం వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ చెరువులో అక్రమంగా మొరం, మట్టిని తరలిస్తున్న వారిని ఆపడానికి వెళ్ళిన గ్రామపాలన అధికారి నరసింహస్వామి, ఇతర రెవెన్యూ అధికారులపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చూసుకోవాలని కోరారు. ఇదే విషయాన్ని రాష్ట్ర కమిటీ దృష్టికి తీసుకెళ్లి దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరడంతో పాటు భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరుగకుండా చర్యలు చేపట్టాలని కోరనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జి పి ఓలు సూరారం యాదయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా సెక్రటరీ జనరల్ శ్రీనివాసచారి, సత్యనారాయణ,నరసింహ, డి వెంకన్న, మామిడాల ఎల్లయ్య, రాజయ్య, వీరస్వామి, తదితరులు ఉన్నారు.

# ఐఐటీ, జేఈఈ, నీట్, సివిల్స్, మెడికల్ ఫౌండేషన్ పేర్లు వాడుతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి




ఐసా జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి

వాస్తవం : భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా "ఐఐటీ, జేఈఈ, నీట్, సివిల్స్, మెడికల్ ఫౌండేషన్" వంటి పదాలను ప్రచారంలో ఉపయోగిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఐసా జిల్లా అధ్యక్షురాలు బుర్ర స్వాతి డిమాండ్ చేశారు. ఈ పేర్లతో ఉన్న ఫ్లెక్సీలు, ప్రకటనలను వెంటనే తొలగించాలని, అధికారులు చర్యలు తీసుకోకపోతే ఆయా పాఠశాలల ముందు పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ప్రైవేట్ పాఠశాలల ఫీజులను నియంత్రించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని, విద్యాసంస్థలకు ఉన్న అనుమతులు, గుర్తింపు నంబర్లను ఫ్లెక్సీలు, కరపత్రాల్లో తప్పనిసరిగా ప్రదర్శించాలని కోరారు. పేద విద్యార్థులు, తల్లిదండ్రులను ఆకర్షించి అధిక ఫీజులు వసూలు చేసే విధానాన్ని సహించబోమని పేర్కొన్నారు. జూన్ 15 లోపు ఈ పేర్లను తొలగించాలని ఐసా విద్యార్థి సంఘం తరఫున డిమాండ్ చేశారు. కలెక్టర్, విద్యాశాఖ అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి తగిన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు అక్షర, జెస్సీ, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాధనం వృథా చేయం

ప్రణాళికతో పనులు నిర్వహిస్తాం

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్ బస్ స్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ



వాస్తవం : హుస్నాబాద్

వర్షాకాలంలో ఏర్పడుతున్న హుస్నాబాద్ బస్ స్టేషన్ ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రజాధనం వృథా చేయకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గురువారం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డితో కలిసి హుస్నాబాద్ బస్ స్టేషన్ ను పరిశీలించారు. బస్ స్టేషన్లోని ప్రయాణికులతో నేరుగా మాట్లాడి బస్సుల రాకపోకలు, మౌలిక సదుపాయాలు, ప్రయాణికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల సమయంలో వరద ప్రభావంతో బస్ స్టేషన్లో నీరు నిల్వ ఉండడం వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, వెంటనే తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. బస్ స్టేషన్ వెనుక భాగంలో ఉన్న నాలాను ప్రధాన డ్రైనేజీ వ్యవస్థకు అనుసంధానం చేసేలా అండర్గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణంపై ప్రణాళికలు సిద్ధం చేయాలని ఇంజినీర్లు, ఆర్టీసీ అధికారులకు ఆదేశించారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చేసి ప్రయాణికులకు మెరుగైన వాతావరణం కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. రోజుకు సుమారు 35 వేల మంది ప్రయాణికులు ఈ బస్ స్టేషన్ను వినియోగిస్తున్నారని, రెవెన్యూ పరంగా రాష్ట్రంలో ప్రముఖ బస్ స్టేషన్ల లో హుస్నాబాద్ ఒకటని చెప్పారు. నాలుగు జిల్లా కేంద్రాలకు ఫోర్లేన్ రహదారులతో అనుసంధానం కలిగిన హుస్నాబాద్ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. 2027 గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలియజేశారు. అనంతరం ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి మాట్లాడుతూ... మంత్రి సూచనల మేరకు సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ఖాళీ స్థలాలు, వ్యాపార వర్గాల సహకారం లభిస్తే బస్ స్టేషన్ను ఆధునికీకరించి, పెద్ద షాపింగ్ మాల్ను తలపించే విధంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. రెవెన్యూ పరంగా అత్యధిక ఆదాయం వచ్చే ఏ-క్లాస్ కమర్షియల్ బస్ స్టేషన్లలో హుస్నాబాద్ ఒకటని పేర్కొన్న ఆయన రోజుకు 35 వేల మందికి పైగా ప్రయాణికులు ఈ కేంద్రాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు బస్ స్టేషన్ను ఆధునిక వసతులతో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# డప్పు మోతల నడుమ దద్దరిల్లిన దానవాయిపేట



## సమ్మక్క సారలమ్మ జాతరకు వేలాది భక్తులు

వాస్తవం : చర్ల

ఆదివాసీల ఆరాధ్య దైవాల సమ్మక్క–సారలమ్మ జాతర దానవాయిపేట కారం మోహన్ మహి ఆలయంలో ఘనంగా జరిగింది. వెదురు, ఆకులతో అలంకరించిన గుడిసె మండపంలో పూర్తి ఆదివాసీ పద్ధతిలో పూజలు చేశారు. డప్పు చప్పుళ్లకు మహిళల సాంప్రదాయ నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కులమతాలకు అతీతంగా గ్రామస్తులంతా కలిసి అన్నదానంలో పాల్గొన్నారు. అంతరించిపోతున్న గిరిజన సంస్కృతిని కాపాడుతూ కొత్త తరానికి పరిచయం చేసిన ఘనత నిర్వాహకులది. జాతర చివరన గ్రామ శాంతి, సుభిక్షత కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# కాంగ్రెస్ బీఎల్ఏ శిక్షణకు భారీగా తరలిరండి

## విజయ్ నాయుడు



వాస్తవం : చర్ల

కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్లు, కార్యకర్తల శిక్షణా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మండల అధ్యక్షులు విజయ్ నాయుడు పిలుపునిచ్చారు. జూన్ 12న జరిగే ఈ కార్యక్రమానికి భద్రాచలం ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ముఖ్య అతిథులుగా హాజరవుతారు. ఓటర్ల జాబితా ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బీఎల్ఏలు కీలక పాత్ర పోషించాలని, ప్రతి బూత్‌లో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. పార్టీ విధానాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందన్నారు.

# ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని వినతి



వాస్తవం : అడ్డగూడూరు

మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న వైద్య, ఇతర పోస్టులను భర్తీ చేయాలని కోరుతూ అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డికి సిపిఎం,వి జె ఎస్, బి ఆర్ ఎస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఇతర వైద్య సిబ్బంది లేక రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆస్పత్రికి వచ్చే రోగులకు ల్యాబ్ పరీక్షలు సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు పైనే ఆధారపడుతున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి వైద్య సేవలను మెరుగుపరచాలని కోరారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, సిపిఎం మండల కమిటీ సభ్యులు వల్లంభట్ల శ్రీనివాసరావు, విద్యార్థి జనసమితి జిల్లా అధ్యక్షులు డప్పు గోపి, బిఆర్ఎస్ మండల నాయకులు చిప్పలపల్లి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలం భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమస్యలకు చెక్

## అడ్వాన్సులు వారం రోజుల్లో క్లియర్

## ఎస్డీఎం జై కిషన్ హామీ



వాస్తవం : భద్రాచలం

భారతీయ జీవిత బీమా సంస్థ భద్రాచలం బ్రాంచ్ ఏజెంట్ల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం లభించనుంది. వరంగల్ డివిజన్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ జై కిషన్‌తో ఏజెంట్ల ప్రతినిధులు సమావేశమయ్యారు. పెండింగ్ అడ్వాన్సులు, ఫీల్డ్ సమస్యలపై సవివరంగా చర్చించారు. సమావేశంలో జై కిషన్ స్పందిస్తూ, ఏజెంట్లు సంస్థకు వెన్నెముక అని, వారి సంక్షేమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అడ్వాన్సుల మంజూరులో ఎలాంటి జాప్యం ఉండదని, వచ్చే వారం రోజుల్లోనే పెండింగ్ ఫైళ్లన్నీ క్లియర్ చేస్తామని స్పష్టం చేశారు. ఆయన హామీతో ఏజెంట్లలో ఉత్సాహం నెలకొంది. ఈ చర్చల్లో మార్కెటింగ్ మేనేజర్ గోపాలకృష్ణ, మేనేజర్ సేల్స్ రాజేష్ ఖన్నా పాల్గొని, ఏజెంట్లకు ప్రతి అడుగులో అండగా ఉంటామని, సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. సమావేశం అనంతరం భద్రాచలం నుంచి విచ్చేసిన సీనియర్ ఏజెంట్లు పరిమి శ్రీనివాసరావు, గోపాల్ రాజు అధికారులను శాలువాలతో సత్కరించి శ్రీ సీతారామచంద్రస్వామి వారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్, ఏఐసీఈ మెంబర్ వైవి కృష్ణారావు, డివిజన్ ఉపాధ్యక్షులు బికసాని మురళి, కోశాధికారి ప్రభాకర్, వరంగల్ వన్ బ్రాంచ్ అధ్యక్షులు శాగి వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సర్టిఫికెట్ల ప్రదానం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది. చెన్నమనేని దీప –వికాస్ రావు గత ఏప్రిల్ 14 న చేతుల మీద ప్రారంభమైన ఈ శిక్షణలో పాల్గొని విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలకు నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ దిలీప్ గురువారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా దిలీప్ మాట్లాడుతూ...మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో దోహదపడతాయని అన్నారు. శిక్షణ పొందిన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి రంగంలో ముందుకు సాగాలని సూచించారు. సర్టిఫికెట్లు అందుకున్న మహిళలు తమకు ఉపాధి అవకాశాలు కల్పించే నైపుణ్యాలను అందించిన ప్రతిమ ఫౌండేషన్, జీఎంఆర్ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అశ్నిపర్తి శోభారాణి –సుధాకర్, ఉప సర్పంచ్ మేకల జెలేందర్, వార్డు సభ్యులు మొకిలే లహరి–విజేందర్ ,గసకంటి స్వామి, స్థానిక నాయకులు, జీఎంఆర్ ప్రిన్సిపాల్ మహేష్, ప్రతిమ ఫౌండేషన్ ప్రోగ్రామ్ హెడ్ కౌశిక్, మేనేజర్ గీతారెడ్డి, శ్రీలత, పరమేశ్ రాజిరెడ్డి, తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఇరు రాష్ట్రాల కాంగ్రెస్ సీనియర్ల భేటీ



వాస్తవం : భద్రాచలం

ఛత్తీస్‌గఢ్ మాజీ మంత్రి కవాసి లఖ్మా భద్రాచలం పర్యటనలో తెలంగాణ అటవీ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య కలిశారు. శాలువాతో సన్మానించి, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ మధ్య సామాజిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదిక లో గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి నిధులు మంజూరు చేసి చందుర్తి, రామన్నపేట, మర్రిగడ్డ, మల్యాల తదితర గ్రామాలకు చెందిన 37 మందికి రూ. 12 లక్షల 37 వేల విలువైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని ఆది శ్రీనివాస్ వెల్లడించారు. రైతుల వరి ధాన్యం కొనుగోళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని ఆది శ్రీనివాస్ అధికారులకు, నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతపంటి రామస్వామి, ఆత్మ వేములవాడ డివిజన్ కన్వీనర్ ముస్కు ముకుంద రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొజ్జ మల్లేశం, డైరెక్టర్ లు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పేరుకే మహిళా ప్రజా ప్రతినిధీ పెత్తనమంతా బర్తదే



## పంచాయితీ రాజు శాఖ ప్రత్యేక చొరవ తీసుకొని ఇకమీదట ఇలాంటివి పునరావృత్తం కాకుండా ప్రత్యేక చొరవ తీసుకోవాలి స్థానిక ప్రజలు

## అంతర్గాం మండలంలో కొత్త ట్రెండ్ సృష్టిస్తున్న షాడో భర్త

వాస్తవం : రామగుండం రూరల్

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం మండల కేంద్రంలో ని పాలు గ్రామాల్లో మహిళా రిజర్వేషన్ల వల్ల భార్యలు గెలిచినప్పటికీ, తెరవెనుక లేదా ప్రత్యక్షంగా భర్తలే అధికారం చలాయించడం పరిపాటిగా మారింది. అంతర్గాం మండలం మండల కేంద్రంలో పలుచోట్ల భార్య సర్పంచ్ ప్రజా ప్రతినిదీ పదవిలో హోదాలోఉండగా భర్తె అధికారం చెలయించటం ఆశ్చర్యార్థకంగా మారింది..? భార్య సర్పంచ్ హోదాలో ఉన్నప్పుడు చట్టపరంగా అధికారాలు,హక్కులు,బాధ్యతలు, ప్రభుత్వ కార్యకలాపాలలో భార్యలు లేకుండా భర్త అన్ని తానే అని కార్యక్రమాలు చేపట్టడం, విడ్డురంగా ఉందని ఇప్పటికైనా భర్త పెత్తనం మానుకోవాలని ఇలాంటి వారిపై పంచాయతీరాజ్ శాఖ వారు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజా సంఘాల నాయకులు, గ్రామ ప్రజలు వారి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటర్ ఫలితాలలో ఆదర్శ కళాశాల విద్యార్థుల ప్రభంజనం



వాస్తవం : ఇల్లంతకుంట

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట్ ఆదర్శ కళాశాలలో ఇంటర్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు గురు వారం రోజు నవిడుదలైన అద్వాన్స్ సప్లీమెంటరీ ఇంప్రూమెంట్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ప్రథమ సంవత్సరంలో 89% ద్వితీయ సంవత్సరంలో 98% ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ గంగాధర్ ప్రకటన లో తెలిపారు. ఫెయిల్ అయిన విద్యార్థులకు వేసవిలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఈ ఘనత సాధించేలా కృషి చేసిన ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమాత్రంగా ఉండండి

## ట్రాఫిక్ రూల్స్ పాటించండి సురక్షితంగా గమ్యం చేరుకోండి

## ఎస్సై ఎం ఎం ప్రవీణ్ కుమార్



వాస్తవం : ధర్మారం

నిర్లక్ష్యం అజాగ్రత్తగా వాహనాలు నడపడం వలన అధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండలం దొంగతుర్తీ గ్రామంలో గురువారంరోజున ఉదయం పూట కమ్యూనిటీ కాంట్రాక్టు ప్రోగ్రాం చేయడం జరిగింది. దాని భాగంగా సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలు,03 వేరే వాహనాలకు ఫైన్ విధించడం జరిగినది. గ్రామ ప్రజలకు గంజాయి మత్తు పదార్థాలు వాడకం వచ్చే సమస్యల గురించి సీసీటీవీ కెమెరాల ప్రాముఖ్యత మహిళ పట్ల నేరాల గురించి వివరించి తెలిపారుఎస్సై ఎం.ప్రవీణ్ కుమార్ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 100 నంబర్ కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరు సీటు బెల్టు హెల్మెట్ ధరించాలని అన్నారు. పోలీసులు ఎల్లప్పుడూ మీ సేవకై ఉన్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ బాసంత నగర్ ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి



## అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి

వాస్తవం : అడ్డగూడూరు

పెండింగ్‌లో ఉన్న రైతుల వ్యవసాయ భూముల సాదా బైనామాల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ వెంకారెడ్డి అన్నారు. గురువారం అడ్డగూడూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సాదా బైనామాల కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న భూభారతి, మీసేవ సర్టిఫికెట్లు, సాదా బైనామా దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన రైతులకు త్వరగా పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శేషగిరిరావు, డిటి నరసింహారావు, సీనియర్ అసిస్టెంట్ నగేష్ కుమార్, ఆర్ ఐ ఉపేందర్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జి పి ఓ లు, తదితరులు ఉన్నారు.


జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
JSS JOURNALISTS SANKSHEMA SANGAM
Red 914/2015
జర్నలిస్ట్ల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్ల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# ఘనంగా 1986-1987 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## 40 వసంతాల తర్వాత ఒకే వేదికపైకి చేరిన స్నేహబంధం

## గురువులకు ఘన సన్మానం, చిన్ననాటి జ్ఞాపకాల నెమరువేత



వాస్తవం : వర్ధన్నపేట

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద గ్రామంలో ప్రభుత్వ పాఠశాల పాఠశాలలో 1986--1987పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం పాఠశాల ప్రాంగణంలో అత్యంత ఘనంగా భావోద్వేగభరితంగా జరిగింది. పాఠశాల విద్య పూర్తి చేసుకుని 40 వసంతాలు పూర్తయిన సందర్భంగా మిత్రులందరూ ఒకే చోట చేరారు. గురువులకు పాదాభివందనం.. ఘన సన్మానం ఈ వేడుకలో భాగంగా తమకు విద్యాబుద్ధులు నేర్పి, జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెట్టిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి, జ్ఞాపికలతో సత్కరించి తమ కృతజ్ఞతను చాటుకున్నారు.కళ్లెదుట కదిలిన చిన్ననాటి జ్ఞాపకాలు సుదీర్ఘ కాలం తర్వాత ఒకరినొకరు కలుసుకున్న చిన్ననాటి మిత్రులు ఆలింగనం చేసుకుని ఆనందబాష్పాలు రాల్చారు. తాము చదువుకున్న తరగతి గదులు, ఆడుకున్న ఆట స్థలం, పాఠశాల ప్రాంగణాన్ని చూస్తూ పాత స్మృతులను నెమరువేసుకున్నారు. నాటి రోజుల్లో చేసిన అల్లరి, స్కూల్ జ్ఞాపకాలను పంచుకుంటూ కాసేపు మురిసిపోయారు. ఫోటోలతో కూడిన హిస్టరీ బోర్డులు అందరినీ ఆకట్టుకున్నాయి."ఈ పాఠశాల కేవలం చదువు నేర్పిన చోటు మాత్రమే కాదు.. మా జీవితాలకు బలమైన పునాది వేసిన దేవాలయం" అని పలువురు పూర్వ విద్యార్థులు భావోద్వేగంతో ప్రసంగించారు. స్నేహ విందు.. భవిష్యత్ కార్యాచరణ సన్మాన కార్యక్రమం అనంతరం అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఒకరి క్షేమసమాచారాలను మరొకరు అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం ఇలాగే ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేసుకోవాలని, పాఠశాల అభివృద్ధికి అలాగే తోటి మిత్రులకు అవసరమైన సాయం అందించేందుకు ఎల్లప్పుడూ ముందుండాలని తీర్మానించారు.ఈ మధురమైన వేడుకలో పాఠశాల విశ్రాంత, ప్రస్తుత ఉపాధ్యాయులు, దేశ విదేశాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడిన 1986-1987 బ్యాచ్ పూర్వ విద్యార్థులు (మహిళలు, పురుషులు) పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చందాలు కట్ చేస్తూ డిజిటల్ హెల్త్ కార్డుల జారీలో జాప్యం ఎందుకు

### పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మానయ్య, ప్రభు

వాస్తవం : అందోల్

ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల ఆరోగ్య భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నామని ప్రకటించిన ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్ (ఈ హెచ్ ఎస్) ప్రస్తుతం తీవ్ర గందరగోళానికి, అనిశ్చితికి ప్రతీకగా మారిందని, ఆరోగ్య భద్రత కల్పిస్తామని గొప్పగా ప్రకటించిన ప్రభుత్వం, ఆచరణలో మాత్రం లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ కుటుంబాలను ఆందోళనకు గురిచేస్తోందని పి ఆర్ టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎ.మాణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.ప్రభు తెలిపారు. వారు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జూన్ 2వ తేదీ నుంచి కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందుబాటులో ఉంటుందని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ పరిస్థితి కనిపించడం లేదని పేర్కొంటున్నాం. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల వేతనాలు, పెన్షన్ల నుంచి 1.5 శాతం చందాను మే నెల వేతనంలో ముందస్తుగా కోత విధించిన ప్రభుత్వం, వారికి అందించాల్సిన వైద్య సేవల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ఈహెచ్ఎస్ అమలుకు సంబంధించి ఇప్పటి వరకు సమగ్రమైన విధివిధా నాలు, ఆసుపత్రుల వివరాలు ప్రకటించలేదు. ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాల మధ్య సమన్వయం లేకపోవడం స్పష్టంగా కనిపిస్తోంది. పాత బకాయిలు చెల్లించలేదని, సరైన మార్గదర్శకాలు ఇవ్వలేదని ఆసుపత్రులు చెబుతున్నాయి. కార్పొరేట్ ఆసుపత్రులు పాత హెల్త్ కార్డులను తిరస్కరిస్తున్నాయి. కొత్త డిజిటల్ హెల్త్ కార్డుల జారీపై స్పష్టత లేదు.



ఫలితంగా అత్యవసర పరిస్థితుల్లో కూడా నగదు చెల్లిస్తేనే చికిత్స అందిస్తున్న ఘటనలు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ వర్గాల ను తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని తెలుపుతున్నాం. ఉ ద్యోగుల జీతాల నుంచి చందాలు వసూలు చేయడంలో చూ పిన వేగం, డిజిటల్ హెల్త్ కార్డులు, ఆరోగ్య సేవలు అందిం చడంలో ఎందుకు కనిపించడం లేదని ప్రభుత్వం సమాధానం చెప్పాలని పి ఆర్ టి యు పక్షాన డిమాండ్ చేస్తున్నా మన్నా రులక్షలాది కుటుంబాల ఆరోగ్య భద్రతకు సంబంధించిన ఈ సమస్యను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి వెంటనే పరిష్కరించాలని కోరుతున్నా మని తెలిపారు. రాష్ట్ర ప్ర భుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈహెచ్ఎస్ అమలులో ఉన్న గందరగోళానికి ముగింపు పలకాలని వారి తెలిపారు. అలాగే డిజిటల్ కార్డులు పూర్తయ్యే వరకు పాత హెల్త్ కా ర్డులు చెల్లుబాటు ఎలా ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. నెట్వ ర్క్ ఆసుపత్రుల్లో నూటికి నూరు శాతం నగదురైత వైద్యం అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

# మహిళా సంఘ భవనానికి భూమిపూజ



వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం బావుసాయిపేట గ్రామంలోని మహిళా చైతన్య సమైక్య మహిళా సంఘ భవన నిర్మాణానికి గ్రామపంచాయతీ సర్పంచ్ షేక్ యాస్మిన్ ఫిరోజ్ పాషా గురువారం భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మహిళ సంఘ భవన నిర్మాణం కోసం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే, ఆది శ్రీనివాస్ మంజూరు చేసిన రూ.10 లక్షల నిధులకు గ్రామ మహిళల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. మహిళల అభివృద్ధి, సాధికారత, సంక్షేమానికి ఈ భవనం ఉపయోగపడుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు నిరంతరం సహకరిస్తున్న ఆది శ్రీనివాస్ కు గ్రామ ప్రజలు, మహిళా సంఘాల ప్రతినిధులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీపీఎం పద్మయ్య, ఏపీఎం రాజేశం, ఉపసర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఊరడి రమేష్, సునీత, అరె సుజాత, సీసీ జనార్ధన్, వీవోఏలు తిక్కల బాబు, పుల్లూరి రాజేశం, వీవోలు జంగం సోనియా, భూతగడ్డ గీతా, గొల్లపెల్లి హారిక, గ్రామ మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సభల్లో భరోసా కేంద్రం అవగాహన సదస్సు

### భరోసా సేవలు, పోక్సో చట్టం, సైబర్ భద్రతపై ప్రజలకు అవగాహన

వాసవం : తంగళ్ళపల్లి

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు తంగళ్ళపల్లి మండలం కస్బెకట్కూరు, గండిలాచాపేట గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో జిల్లా భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలు, మహిళలు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, లింగ వివక్షత నివారణ, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, లైంగిక దోపిడీ, బాలలపై లైంగిక వేధింపుల నివారణ వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. అదేవిధంగా సైబర్ స్టాకింగ్, సైబర్ మోసాలు, ఆన్లైన్ భద్రతా చర్యలు, సైబర్ సెక్యూరిటీ వెబ్సైట్ల వినియోగం గురించి అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో బాలల హెల్ప్లైన్-1098, సైబర్ క్రైమ్ హెల్ప్లైన్-1930 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం సిబ్బంది శిల్ప, మల్లీశ్వరి, స్వాభావతి, పవనిత తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పై సమీక్ష



### అభివృద్ధి పనుల ప్రారంభానికి చర్చ

వాస్తవం : కోనరావుపేట

కోనరావుపేట మండలం నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య అధ్యక్షతన గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ యొక్క ఆదాయ వ్యయాలు,అభివృద్ధి పనులపై చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రూ.51లక్ష 50 వేల నిధులు మంజూరు చేయించి టెండర్లు పూర్తైన పనులు పూర్తికాగా ప్రారంభించడానికి ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్చించారు. నిజామాబాద్ మార్కెట్ ఆవరణలో, నాగరం లో ధాన్యం నిల్వలకు ఒకటి చొప్పున గోదాంలు నిర్మించుటకు, మార్కెట్ కమిటీ ఆవరణలో నీరు నిల్వకుండా మొరం పోయించుటకు తీర్మానించారు. ఈ సమీక్ష సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్లపెల్లి ప్రభాకర్, డైరెక్టర్ లు,ముత్యాల శ్రీనివాస్,మందాల లింభయ్య, మ్యాకల ప్రభాకర్ రెడ్డి,వెంగలి వేంకటేశం,గొట్టిపర్తి లత రాంచంద్రం, అప్పాల నాగభూషణం, నాయిని ప్రభాకర్ రెడ్డి, ససాల మల్లేశం,అజీమ్ పాషా, ఇస్లావత్ వాల్యా నాయక్, బాశెట్టి నాగరాజు, ఉప్పల రాజు, కార్యదర్శి సత్యనారాయణ, సిబ్బంది షెఫీ, రమేష్, రజిత పాల్గొన్నారు.

# ప్రైవేట్, కార్పొరేట్ ఫీజులను కట్టడి చేయండి

### దొంగ చాటున విద్యార్థులకు పుస్తకాలు విక్రయిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోండి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్

వాస్తవం : హుస్నాబాద్

ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్ ఫీజులు, ప్రత్యేక ఫీజులు, రవాణా ఫీజులు మరియు అదనపు ఫీజులు వసూళ్లు చేస్తు విద్యను వ్యాపారంగా మారుస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలను అధిక ఫీజుల వసూళ్ల పేరుతో పాల్పడుతున్న ప్రైవేటు, కార్పోరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్ డిమాండ్ చేశారు. విద్యాసంస్థలు ప్రారంభం కాబోతున్న సందర్భంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఫీజుల నియంత్రణకు తెలంగాణ విద్యాశాఖ మార్గదర్శకాలను కఠినంగా అమలు చేసి అధిక ఫీజులు వసూలు



చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. కొన్ని విద్యాసంస్థలు ఇప్పటికే దొంగ చాటున సెలవుల్లోనే విద్యార్థులకు పుస్తకాలు విక్రయించాయని, దీనిపై సంబంధిత జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించాలన్నారు. నూతనంగా వచ్చిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక దృష్టి పెట్టి జిల్లాలో నిబంధనలకు విరుద్ధంగా నడిచే విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని అన్నారు. జూన్ 15 నుండి ఫీజుల దోపిడీపై ఏఐఎస్ఎఫ్ దశల వారి ఉద్యమ రూపకల్పన చేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మొక్కలు నాటడంలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలి

### వన మహోత్సవాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి మొక్కలు నాటే కార్యక్రమంలో స్వయంగా పాల్గొంటానని స్పష్టం చేసిన మంత్రి పొన్నం

వాస్తవం : హుస్నాబాద్



వన మహోత్సవం సందర్భంగా మొక్కలు నాటడంలో ప్రజలందరినీ భాగస్వాములు చేయాలని, తాను స్వయంగా మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటానని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వన మహోత్సవం,ఇంకుడు గుంతలు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.నియోజకవర్గంలోని ఏడు మండలాలకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ రూపొందించి మొక్కలు నాటడం , సంరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. హుస్నాబాద్, అక్కన్నపేట, కోహెడ మండలాల్లో కలిపి 2.5 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు.మండల కేంద్రాల నుంచి గ్రామాలకు నూతనంగా నిర్మించిన రహదారుల ఇరువైపులా విస్తృతంగా అవెన్యూ ప్లాంటేషన్ చేపట్టాలని ఆదేశించారు. హుస్నాబాద్--ఎల్కతుర్తి జాతీయ రహదారి ఇరువైపులా కూడా పెద్ద ఎత్తున మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని చెప్పారు.కింది స్థాయి ఉద్యోగి నుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ భాగస్వాములు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఆర్టీసీ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి లక్ష మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో మొక్కలు నాటడం , సంరక్షణ కోసం ఐదుగురు సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలను "వన సంరక్షక్"లుగా తీర్చిదిద్దేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.అటవీ భూములు, ప్రభుత్వ స్థలాలు,ఈత, తాటి మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. గౌడ సంఘాలు, ఎక్సైజ్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ఈత, తాటి మొక్కల లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు.కరీంనగర్ జిల్లా పరిధిలో లక్ష్యంగా పెట్టుకున్న 8 లక్షల మొక్కల నాటకంలో హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి, సైదాపూర్ మండలాల్లో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. అలాగే హనుమకొండ జిల్లా పరిధిలోని భీమదేవరపల్లి మండలంలో 1.20 లక్షల మొక్కలు, 6,500 ఈత, తాటి మొక్కలు , ఎల్కతుర్తి మండలంలో 83 వేల మొక్కలు, 2,500 ఈత, తాటి మొక్కలు నాటాలని ఆదేశించారు.వర్షాకాలం ప్రారంభం కాగానే తాను స్వయంగా మొక్కల నాటే కార్యక్రమంలో పాల్గొంటానని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి పాఠశాల విద్యార్థి, స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులు మొక్కలు నాటడంలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో ప్రతి ఇంటికి ఐదు మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కరివేపాకు, మునగ, జామ తదితర పండ్ల చెట్లను ప్రోత్సహించాలని సూచించారు. ప్రతి ఇంటి వద్ద, అటవీ ప్రాంతాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకంలో ఉత్తమ పనితీరు కనబరిచిన గ్రామాలను ప్రత్యేకంగా గుర్తించి అభినందిస్తామని చెప్పారు.హుస్నాబాద్‌లో నిర్మితమవుతున్న అర్బన్ ఫారెస్ట్ పార్క్ చిన్నారుల కోసం ఆట స్థలాలు, ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. అర్బన్ ఫారెస్ట్ పార్క్‌కు అనుసంధానంగా ఉన్న మహాసముద్రం గండి, రాయికల్ వాటర్ ఫాల్స్, సర్వాయి పాపన్న కోట, భైరవస్వామి ఆలయం వంటి పర్యాటక ప్రాంతాలను అధికారులు సందర్శించి పర్యాటక అభివృద్ధికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు.హరితహారం లక్ష్యాలను మించి సాధించి , హుస్నాబాద్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిపేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు.ఈ సమీక్షా సమావేశంలో కరీంనగర్, హనుమకొండ, సిద్దిపేట జిల్లాల డిఎఫ్ఓ లు , పిడి డీఆర్డీఏ లు , ఎస్సీ పంచాయతీ రాజ్ అధికారులు పాల్గొన్నారు.

# గోలి వాడ గోదావరి నదిలో గుర్తుతెలియని మగ మృతదేహం

### అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి

వాస్తవం : రామగుండం రూరల్



పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోలివాడ గ్రామం గోదావరి నదిలో గుర్తుతెలియని మగ శవం దొరకటం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి మాట్లాడుతూ గోలివాడ గ్రామ శివారులోని గోదావరి నదిలో గుర్తుతెలియని మగ వ్యక్తి శవం దొరకడం జరిగింది. ఇతని వయసు వయసు అందాల 40 నుండి 45 సంవత్సరాలు అతని ఒంటిపై నలుపు రంగు పల్ షార్ట్ దాని లోపల బ్రౌన్ కలర్ టీ షర్టు, లేత ఆకుపచ్చ జీన్స్ ప్యాంటు ధరించాడు. అతని పాయింట్ జేబులో ఒక ఇత్తడి వస్తువు దొరకడం జరిగిందని ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తుపట్టినట్టయితే, సమాచారం తెలిస్తే మా అంతర్గాం పోలీస్ శాఖ అధికారులకు, ఈ మొబైల్ నెంబర్ కు అంతర్గాం పోలీస్ స్టేషన్ నంబర్ 8712656527 మొబైల్ నెంబర్ కు సమాచారం ఇవ్వాలని అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి తెలిపారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
JOURNALISTS SANKSHEMA SANGAM
JSS
Red 914/2015
జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్ట్స్ హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110

# చెరువు మట్టి తరలిస్తున్న టిప్పర్ పట్టివేత



వాస్తవం : మాడుగుల

మాడుగుల మండల పరిధిలోని బుధవారం రాత్రి 9:00 సమయంలో ఇర్విన్ గ్రామ సమీపంలో పెట్రోలింగ్ విదులు నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన కొందరు యువకులు మట్టి టిప్పర్ ఆపివేశారని ఫోన్ రావడంతో,ఇర్విన్ హై స్కూల్ దగ్గర ఒక టిప్పర్ మట్టి తోలుకొని వస్తుండగా దానిని గ్రామం చెందిన కొందరు ఆపి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు అక్కడికి చేరుకొని డ్రైవర్ ను వివరాలను అడుగగా తనదగ్గర పర్మిషన్ ఉంది కావున అట్టి మట్టి ని సిరసనగండ్ల నుంచి మహేశ్వరం గ్రామం వరకు తీసుకపోతున్నామని చెప్పగా అట్టి పర్మిషన్ కాపీ పరిశీలించి చూడగా అందులో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పరిమిషన్ ఉన్నది కానీ అనుమతి సమయం కాకుండా రాత్రి సమయంలో మట్టిని తరలిస్తున్న అట్టి టిప్పర్ను డ్రైవర్ తో సహా పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము మాడుగుల పోలీసులు తెలిపారు.

# మున్సిపల్ భవనాన్ని త్వరిత గతిన చేయాలి



### మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి

వాస్తవం : అందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ నూతన భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి అన్నారు.నూతనంగా నిర్మిస్తున్నమున్సిపల్ భవనాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ భవనంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆయన సదరు కాంట్రాక్టర్కు ఆదేశించారు.ఆయన వెంట ఒకటో వార్డ్ కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్, 16వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్, రెండో వార్డ్ కౌన్సిలర్ రాజా శేఖర్, 14వ వార్డ్ కౌన్సిలర్ దుర్గేష్ మున్సిపల్ ఏఈ శ్రీకాంత్ పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం : జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



వాస్తవం : జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని రహమత్‌నగర్ డివిజన్ హెచ్.ఎఫ్. నగర్‌లో రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న డ్రైనేజీ పనులకు గురువారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యానికి 'ఇది మన హక్కు' వేదిక

## డిజిటల్ మీడియా రంగంలో మరో మైలురాయి
## డిజిటల్ మీడియా సమాజంలో కీలక పాత్ర పోషించాలి
## మేయర్ మహంకాళి స్వామి



వాస్తవం : గోదావరిఖని

రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజాపక్షాన నిలుస్తూ, నిరంతరం ప్రజల గొంతుకను వినిపిస్తున్న 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు నగరంలో అత్యంత వైభవంగా, ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి, ఇతర ప్రముఖులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. సమాజంలో డిజిటల్ మీడియా పాత్ర ఎంతో కీలకమైనదని, కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే 'ఇది మన హక్కు' పత్రిక ప్రజల హృదయాల్లో బలమైన స్థానాన్ని సంపాదించుకుందని అభినందించారు. ముఖ్యంగా పత్రిక ఎడిటర్, మేనేజింగ్ డైరెక్టర్ వడ్లకొండ వెన్నెల మహేందర్ పట్టుదలను, నిరంతర శ్రమను, సామాజిక బాధ్యతాయుతమైన ఆయన కృషిని ముఖ్య అతిథులు, వక్తలు ముక్తకంఠంతో కొనియాడారు. ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ, నిజాయితీ గల జర్నలిజానికి వెన్నెల మహేందర్ నిదర్శనంగా నిలిచారని మేయర్ ప్రశంసించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని, సమాజంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న పలువురు ప్రజాప్రతినిధులను, రాజకీయ నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి, ప్రత్యేక జ్ఞాపికలను అందజేశారు. వేడుకల్లో భాగంగా ముఖ్య అతిథి అయిన మేయర్ మహంకాళి స్వామికి వేద పండితులు మంత్రోచ్ఛారణల మధ్య ఆశీర్వచనాలు అందించి, ఘనంగా సన్మానించడం విశేష ఆకర్షణగా నిలిచింది. ఈ మహోత్కార్యక్రమంలో ప్రముఖ నాయకులు బొంతల రాజేష్‌తో పాటు పలువురు కార్పొరేటర్లు గట్ల రమేష్, మేకల సమ్మయ్య యాదవ్, ధూళికట్ట సతీష్, మడిపెల్లి మల్లేష్ విజయ, కల్వల రంజిత్, మహమ్మద్ ఆసిఫ్ పాషా, బెంద్రం రాజి రెడ్డి, డేవిడ్ రాజ్, సిరి శెట్టి సతీష్, అభిలాష్, కటుకు ప్రవీణ్, అబ్బాస్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు ముచ్చకుర్తి రమేష్ తదితరులు పాల్గొని పత్రికకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రామగుండం ఎరువుల కర్మాగారం హెచ్ఆర్ మేనేజర్ ప్రతినిధి వెంకట్ రెడ్డి కూడా పాల్గొని సంస్థ తరుపున శుభాకాంక్షలు అందజేశారు. పత్రికా రంగంలో 'ఇది మన హక్కు' డిజిటల్ మీడియా మరిన్ని ఉన్నత శిఖరాలను అ ధిరోహించాలని, నిరుపేదల, పీడితుల పక్షాన నిలవాలని అతిథులంతా ఆకాంక్షించారు. మొత్తానికి ఈ ద్వితీయ వార్షికోత్సవ వేడుక ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖుల సమక్షంలో అట్టహాసంగా ముగిసింది..

# బృందావన్ కాలనీలో పర్యటించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



వాస్తవం : రాజేంద్రనగర్

స్థానికుల విజ్ఞప్తి మేరకు మైలార్దేవపల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో నియోజకవర్గ ఇన్చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. గురువారం స్థానిక నాయకులతో కలిసి ఆయన కాలనీలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి పైప్ లైన్లు, ఎలక్ట్రిక్ కేబుల్ లైన్ సమస్యలపై స్థానికులతో చర్చించారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు చొరవ చూపాలని అన్నారు. వీలైనంత తొందరగా నూతన సీసీ రోడ్డు పనులు ప్రారంభమవుతాయని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. స్థానిక నాయకులు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, రావుల భాస్కర్, సంతు గౌడ్, బాబు, కృష్ణా, రవి, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించిన జిల్లా వైద్యాధికారి డా. స్వర్ణ కుమారి




వాస్తవం : రాజేంద్రనగర్

రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. స్వర్ణ కుమారి మైలార్దేవ్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గురువారం ఆమె ప్రాథమిక కేంద్రంలో అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపీ సేవలు, గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న సేవలు, శిశు సంక్షేమ కార్యక్రమాలు, సంపూర్ణ టీకాకరణ, కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు, అంటువ్యాధుల నియంత్రణ చర్యలు, ఎన్సీడీ స్క్రీనింగ్ కార్యక్రమాలు, ఔషధాల నిల్వలు, రికార్డుల నిర్వహణను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ, రోగులకు మెరుగైన సేవలు అందించాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు అయ్యే విధంగా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించడంపై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య సూచికల మెరుగుదల, వంద శాతం టీకాకరణ కు చొరవ చూపాలన్నారు. అధిక ప్రమాద గర్భిణీల గుర్తింపు, పర్యవేక్షణ జరగాలన్నారు. క్షయవ్యాధి నియంత్రణ, రక్తపోటు, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధుల స్క్రీనింగ్ కార్యక్రమాల అమలులో మరింత చురుకుగా వ్యవహరించాలని సంబంధిత అధికారులు, సిబ్బందికి సూచించారు.

# అందుబాటులో ఉండాలి





## వైద్యం అందించాలి
## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
## సిరిసిల్ల సుందరయ్య నగర్ అర్బన్ పీహెచ్ సీ ఆకస్మిక తనిఖీ

వాస్తవం : సిరిసిల్ల

వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల సుందరయ్య నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా ఓపీ, వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్ తనిఖీ చేశారు. ఏ ఎన్ సీ నమోదు, ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులపై ఆరా తీశారు. వ్యాక్సిన్ గది, మందులు పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..... వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రభుత్వ వైద్యశాలల్లోనే ప్రసవాలు, చికిత్స పొందేలా వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత పై వివరించాలని పేర్కొన్నారు. సబ్ సెంటర్ లలో మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఎన్ సీడీ స్క్రీనింగ్ టెస్టులు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం అధికారుల సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ దోపిడీ కేసును ఛేదించిన పోలీసులు

## ఇద్దరు నిందితుల అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు



వాస్తవం: వేములవాడ

వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్ దోపిడీ కేసును గురువారం వేములవాడ టౌన్ పోలీసులు ఛేదించి ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి బంగారు ముద్ద, మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్ కు తరలించినట్లు వేములవాడ డిఎస్పీ శ్రీనివాసులు తెలిపారు.వివరాలు ఇలా ఉన్నాయి..ఈనెల 7న సికింద్రాబాద్ తుకారాం గేట్ అడ్డగుట్ట కు చెందిన వొల్లెపు జ్యోతి, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కొద్ది నెలల క్రితం పరిచయమైన వ్యక్తి తన ఇంట్లో జరుగుతున్న ఫంక్షన్ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించడంతో జ్యోతి ఈనెల 6 న వేములవాడకు వచ్చింది. రాత్రి సమయంలో నందికమాన్ వద్దకు చేరుకున్న అనంతరం ఇద్దరు వ్యక్తులు ఆటోలో ఆమెను సమీపంలోని కొండ ప్రాంతానికి తీసుకెళ్లి బలవంతంగా మద్యం తాగించి, ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెలు, గుండ్లు, రెడ్‌మీ మొబైల్ ఫోన్‌ను అపహరించి పరారయ్యారు.దీనిపై నమోదైన కేసు దర్యాప్తు చేపట్టారు. సాంకేతిక ఆధారాలు, సమాచార సేకరణ, క్షేత్ర స్థాయి విచారణల ఆధారంగా వేములవాడ ఎస్ఆర్ఆర్ జాతర గ్రౌండ్ వద్ద నిందితులు బొడసు అశోక్, దండగుల ప్రవీణ్ లను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వేములవాడ టౌన్ సిఐ వీరప్రసాద్, ఎస్ఐ రామ్మోహన్, పోలీసు ప్రదీప్ పాల్గొన్నారు.



# సీతమ్మసాగర్‌కు పర్యావరణ అనుమతిని సాధిస్తాం

**భూసేకరణ ప్రక్రియ వేగవంతం చెయ్యండి..**
**అధికారులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశం**
**కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి : భట్టి**
**ప్రతీ ఎకరాకు నీరు అందించడమే లక్ష్యం : పొంగులేటి**

హైదరాబాద్, జూన్ 11 : సీతారామ ఎత్తిపోతల పథకం/సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టులోని సీతమ్మసాగర్ బ్యారేజీ నిర్మాణానికి అవసరమైన పర్యావరణ అనుమతులను సాధిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రకటించారు. భూసేకరణ, పునరావాసం, పునర్నిర్మాణం, అటవీ సంబంధిత అంశాలకు రూ.200 కోట్లు కావాలని అడిగారని, వాటిని ప్రాధాన్య అంశంగా తీసుకుంటామ న్నారు. అలాగే, 15 రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటిస్తామని వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టుల పురోగతిపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనవ్ష?సరెడ్డి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్‌తో కలిసి మంత్రి ఉత్తమ్ హైదరాబాద్‌లోని జలసౌధలో గురువారం సమీక్ష నిర్వహించారు.

ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ ప్రాజెక్టుకు అవసర మైన అటవీ, పర్యావరణ అనుమతులు సాధించాలని, అంతకంటే ముందు కోర్టు కేసులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల్లో బలమైన వాదనలు వినిపించడానికి అడ్వకేట్ జనరల్‌ను ఢిల్లీలో నియమించే అంశాన్ని పరిశీలించాలని సూచన చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలను నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా పాలేరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు మళ్లించే అంశానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. జూలై నెలాఖరు నాటికి అవసరమైన అన్ని అటవీ అనుమతులు పొందాలని మంత్రి ఆదేశించారు. ఇక, సీతమ్మ సాగర్ బ్యారేజీ నిర్మాణానికి ఆటంకంగా మారిన కోర్టు వివాదాల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఎన్జీటీ క్లియరెన్స్, కోర్టు వివాదాల పరిష్కారానికి అడ్వకేట్ జనరల్‌తో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపారు. నీటిపారుదల శాఖ నుంచి వచ్చిన ప్రతిపాదనల ప్రకారం ప్రాధాన్య క్రమంలో ఆర్థిక శాఖ బిల్లులను ఎప్పటికప్పుడు ఆమోదిస్తుందని హామీ ఇచ్చారు. ప్రాజెక్టుల నిర్మాణంలో కీలకమైన భర్తీసకరణ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీల పెండింగ్ బిల్లులను జిల్లా కలెక్టర్ల సమన్వయంతో అధికారులు క్లియర్ చేయించుకోవాలని సూచన చేశారు. ఇక, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని స్పష్టంచేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులను వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగుతోందని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు ఉమ్మడి ఖమ్మం జిల్లా భవిష్యత్తును మార్చే కీలక ప్రాజెక్టుగా నిలుస్తుందన్నారు.

మెరుగైన పాత్రికేయం కోసం..జర్నలిస్టుల హక్కుల సాధనకు
బలమైన గొంతుకగా ఉన్న సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి జాతీయ అధ్యక్షులుగా ఉన్న
జర్నలిస్టుల సంక్షేమ సంఘం (జెఎస్ఎస్)లో నేడే సభ్యులుగా చేరండి..చేర్పించండి
వాట్సాప్ చేయండి:8074124190
జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Regd.No. 914/2015
JSS
Journalists Sankshema Sangam
JOURNALISTS SANKSHEMA SANGAM
TELANGANA ANDHRAPRADESH
TRADE UNION

మానసాని కృష్ణా రెడ్డి , జెఎస్ఎస్ జాతీయ అధ్యక్షులు ,9618616110